క్లుప్తంగా

నేడు పేరంటాలమ్మ కానుకల లెక్కింపు

రామవరప్పాడు : విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులోని శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయ హుండీలను శుక్రవారం దేవాదాయశాఖాధికారుల పర్యవేక్షణలో లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి పి.లోకేశ్వరి తెలిపారు. భక్తులు అమ్మవార్లకు కానుకల రూపంలో 56 రోజులకు గానూ హుండీల్లో సమర్పించిన ఆదాయాన్ని లెక్కిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి, సేవాదళ్ సభ్యులు, సిబ్బంది పాల్గొంటారని వెల్లడించారు.

నేడు నాగులచవితి

పేరంటాలమ్మ ఆలయ ప్రాంగణంలోని శ్రీగంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం నాగుల చవితిని పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ బోయిన భానుప్రదీప్ తెలిపారు. నాగుల చవితి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామికి భక్తులు స్వయంగా పాలు పోసే సౌకర్యం కల్పించినట్లు వివరించారు.

20న అవగాహన కార్యక్రమం

గన్నవరం: మండలంలో ఆడుదాం ఆంధ్ర పోటీల నిర్వహణ నిమిత్తం ఈ నెల 20వ తేది ఉదయం 10 గంటలకు స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ క్రీడల సమన్వయకర్త ధనియాల నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ ఇ.సత్యకుమార్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పోటీల ప్రణాళికపై వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో అన్ని యాజమాన్యాల కింద పనిచేసే వ్యాయామ ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అవగాహన కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

ప్రారంభమైన చెకుముకి సైన్స్ సంబరాలు



గన్నవరం: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు చెకుముకి సైన్స్ పోటీలు దోహదపడతాయని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి షేక్ ఇమామ్ పేర్కొన్నారు. చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండలంలోని దావాజిగూడెం, కేసరపల్లి, గన్నవరం బాలురు, బాలికల జెడ్పీ హైస్కూల్లో, స్రవంతి హైస్కూల్లో చెకుముకి పరీక్షలు గురువారం నిర్వహించారు. పాఠశాల స్థాయిలో జరిగిన ఈ పరీక్షలను ఇమామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నవరం, ఉంగుటూరు మండలంలోని 15 పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్ సంబరాల్లో 1,500 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. వీరిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు డిసెంబర్ 8న మండల స్థాయిలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సైన్స్ సంబరాలను పాఠశాల స్థాయిలో విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వర్ణభారత్ ట్రస్ట్‌లో కుట్టుమిషన్లు పంపిణీ



ఉంగుటూరు: మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి కల్పించేందుకు శిక్షణ తరగతులతో పాటు రుణ సౌకర్యాన్ని యూనియన్ బ్యాంక్ అందజేస్తుందని యూనియన్ బ్యాంక్ విజయవాడ జోనల్ హెడ్ రవీంద్రబాబు అన్నారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఆర్సీటీఐ ద్వారా కుట్టుశిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధృవీకరణ పత్రాలు, టూల్‌కిట్లు, తానా ఫౌండేషన్ సహకారంతో కుట్టుమిషన్లు గురువారం అందజేశారు. డీటీపీ, కుట్టు శిక్షణ తరగతులు త్వరలో ప్రారంభమవుతాయని ఆసక్తి గలవారు 9962512337, 9398804633 ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఆర్సీటీఐ డైరెక్టర్ మల్లిఖార్జున రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మువ్వల శ్రీధర్, ట్రస్ట్ డైరెక్టర్ పరదేశి పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల జీవితాలకు భరోసా



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ



పెనమలూరులో సంక్షేమాభివృద్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు

పెనమలూరు: జగనన్నతోనే పేదల జీవితాలకు భరోసా కలుగుతుందని పెనమలూరు మండలం వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సంగెపు శ్రీనివాసరావు అన్నారు. పెనమలూరు 3వ సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా లబ్ధిదారులకు అమలు చేసిన సంక్షేమాభివృద్ధి బోర్డును శ్రీనివాసరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సీఎం అయిన తరువాతే పేద ప్రజల జీవితాల్లో మార్పులు వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు, పేద పిల్లలకు ఉచిత విద్య, డ్వాక్రా మహిళలకు, రైతన్నలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. ప్రజలు తిరిగి జగనన్నను గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు ఉంటాయని, టీడీపీ వస్తే అన్ని పథకాలు రద్దు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగాల భాస్కరరావు, ఏవో లోయ శివశంకర్‌రావు, ఈవోపీఆర్డీ కోరా శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, నేతలు పోలవరపు రవి, తెన్నేటి ప్రకాష్, కంచర్ల సుధీర్ పలువురు పాల్గొన్నారు.

కానూరులో...

కానూరు సచివాలయం 2లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ ప్రకాశరావు మాట్లాడుతూ కానూరు సచివాలయం 2లో గత నాలుగున్నర సంవత్సరాల్లో రూ. 27.11 లక్షలు సంక్షేమ పథకాల రూపంలో పేదలకు అందాయన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. మున్సిపాలిటీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, నేతలు వేమూరి బాలకృష్ణ, నేరేళ్ల బుజ్జి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హనుమాన్‌జంక్షన్ రూరల్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతోందని ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ అన్నారు. బాపులపాడు మండలం ఆరుగొలనులోని గ్రామ సచివాలయం ప్రాంగణంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తొలుత గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. సర్పంచ్ మూల్పూరు శ్రీలక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గాంధీ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దళారీ వ్యవస్థ లేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని చెప్పారు. పేద ప్రజల జీవన స్థితిగతులు మార్చడమే అసలైన అభివృద్ధిగా భావించి విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి, ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజా ప్రతినిధులు ప్రజలకు వివరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, గన్నవరం ఏఎంసీ డైరెక్టర్ పసుపులేటి మురళీ, ఎంపీడీఓ కె.జోగేశ్వరరావు పాల్గొన్నారు.

నెప్పల్లి గ్రామంలో...

కంకిపాడు: నెప్పల్లి గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం గురువారం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దాలి రామచంద్రరావు, అగ్రిబోర్డు చైర్మన్ చాట్ల విజయ్‌బాబు, ఈవోఆర్డీ మైథిలి, నాయకులు కొణతం గిరిధర్, కొణతం గిరిబాబు, బత్తుల కామేశ్వరరావు, మండవ కిషోర్, నర్రా రమేష్‌బాబు, వెంకటరమణ, గుజ్జుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రిజర్వేషన్ ఫలాలు అందరికీ చేరాలి

కంకిపాడు: రిజర్వేషన్ ఫలాలు ప్రతి దళిత కుటుంబానికీ చేరాలని ఎస్సీ, ఎస్టీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఇంటూరి ఏలియా అన్నారు. రిజర్వేషన్ ఫలాలు ప్రతి ఇంటికీ చేరాలని పిలుపునిస్తూ చేపట్టిన చైతన్య యాత్ర కంకిపాడు లాకురోడ్డులో గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని దళిత కుటుంబానికి రెండెకరాల భూమి ఇవ్వాలని, డప్పు కళాకారులకు ప్రతి నెలా ఏడువేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ నెల 23 వరకూ చైతన్యయాత్ర సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంభా ప్రభుదాసు, రాష్ట్ర కోశాధికారి



చైతన్య యాత్ర ప్రారంభిస్తున్న ఇంటూరి ఏలియా

ఉయ్యాల ఏడుకొండలు, నాయకులు మద్దెల సాంబయ్య, కోతాడి శ్రీనివాసరావు, కూచిపూడి ప్రకాశరావు, ఇంటూరి వేణు, కుంభా వెంకటేశ్వరరావు, గరికె వెంకటదుర్గాప్రసాద్, సాలా నాగులు, జగన్నాధ శ్రీనివాసరావు, తాడేపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాల వెలుగుల్లో చోడవరం నాగేంద్రస్వామి ఆలయం

నాగుల చవితి ఉత్సవాలు

పెనమలూరు: కృష్ణా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చోడవరం శ్రీలక్ష్మీనారాయణ సహిత నాగేంద్రస్వామివారి ఆలయంలో నాగుల చవితి పండుగ అత్యంత వైభవంగా గురువారం ప్రారంభమైంది. నాగుల చవితి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్తలు వేదాంతం తిరునగరి వీర రాఘవ కృష్ణశర్మ, తిరునగరి శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, మంత్రపుష్పం, తదితర పూజా కార్యక్రమాలు చేశారు. నేడు జరగనున్న నాగుల చవితి పండుగకు భక్తులకు ఉచితంగా ఆవుపాలు అందజేయనున్నారు. అలాగే ఉచిత ప్రసాదం, అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.



చోడవరం ఆలయం వద్ద విద్యుత్ దీపాలంకరణ

విద్యుత్ దీపాలతో ఆలయం అలంకరణ...

నాగేంద్రస్వామివారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి బారికేట్లు, చలువపందిళ్లు, షామియానాలు ఏర్పాటు చేశారు. తాగునీరు, మజ్జిగ, వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. పుట్టలో పాలు పోయడానికి నేడు భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉంది.

పోలీసుల బందోబస్తు...

నాగుల చవితి పండుగ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, ఆరుగురు ఎస్ఐలు, 120 మంది వరకు కానిస్టేబుళ్లు, 25 మంది ట్రాఫిక్ పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారు.

ప్రత్యేక బస్సులు..

చోడవరంలో నాగుల చవితి సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక బస్సులు నడుపుతోంది. గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం రాత్రి వరకు విజయవాడ, పెనమలూరు సెంటర్ నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉండనున్నాయి.

నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వంశీమోహన్

గన్నవరం: మండలంలోని గన్నవరం, బుద్ధవరం గ్రామ పంచాయతీల పరిధిలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. రాయ్‌నగర్‌లో రూ. 22 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లకు శంకుస్థాపన, సుబ్బారావునగర్‌లో రూ. 40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించనున్నారు. అనంతరం పామర్తినగర్‌లో నిర్మించిన రెండు సీసీ రోడ్లకు ప్రారంభం, స్థానిక గొడపేటలో రూ. 8 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. దావాజిగూడెం వద్ద రూ. 35 కోట్లతో చేపట్టనున్న గన్నవరం నుండి పుట్టగుంట ఆర్‌అండ్‌బీ రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, ప్రజలు హాజరుకానున్నారు.

నూతన సాంకేతికతతో సమస్యలు పరిష్కారం

రామవరప్పాడు: అభివృద్ధి చెందుతున్న సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పలు జటిలమైన సమస్యలు కూడా సులువుగా పరిష్కారమవుతున్నాయని కేఎల్ యూనివర్శిటీ అసోసియేషట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వి జయకుమార్ అన్నారు. విజయవాడరూరల్ మండలం ఎనికేపాడులోని ఎస్సార్కే ఇంజినీరింగ్ కళాశాలలో 'ప్రాబ్లమ్ సాల్వింగ్ ఐడియేషన్' అంశంపై సీఎస్ఈ 2,3వ సంవత్సర విద్యార్థులకు సెమినార్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అన్ని రంగాల్లో సాంకేతిక పరమైన సమస్యలు ఏర్పడటం సర్వ సాధారణమైందని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారానికి టెక్నాలజీ, టూల్స్‌ను ఉపయోగించి ఎలా పరిష్కరించవచ్చు, ఐడియా జనరేషన్ స్టార్టప్స్‌కు ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఆశాలత, మెకానికల్ విభాగాధిపతి కృష్ణకిషోర్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వ్యక్తి అదృశ్యం అవ్వడంతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురు భగత్‌సింగ్‌నగర్‌లో పామర్తి వెంకటదుర్గాశివప్రసాద్ భార్య ముగ్గురు పిల్లలతో ఉంటున్నాడు. అతను వడ్రంగి పని చేస్తాడు. అయితే భార్య ప్రవర్తన సరిగా లేదని భార్య భర్తల మధ్య గత కొద్ది కాలంగా గొడవలు జరుగుతున్నాయి. కాగా గతకొద్ది రోజుల క్రితం వెంకటదుర్గాశివప్రసాద్ ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. తన సోదరుడు భార్యతో వివాదం కారణంగా కనిపించడం లేదని సోదరి ఎం.కోటేశ్వరమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

నేడు గొడవర్రులో గడప గడపకు మన ప్రభుత్వం

కంకిపాడు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం గొడవర్రు గ్రామంలో నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మద్దాలి రామచంద్రరావు, గొడవర్రు సర్పంచ్ మేరుగు విజయచంద్రశేఖర్ తెలిపారు. స్థానిక విలేకరులతో గురువారం వారు మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఇంటింటికీ ఎమ్మెల్యే పార్థసారథి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని, సంక్షేమ పాలనను వివరిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కానూరులో కాంక్రీట్ లిఫ్టు చోరీ

పెనమలూరు: కానూరు గ్రామంలో కాంక్రీట్ లిఫ్టును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేయడంతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురు కరకట్ట రోడ్డుకు చెందిన బత్తుల సురేష్ శ్లాబ్ కాంక్రీట్ పనులు చేస్తాడు. అతను కానూరు మురళీనగర్ బల్లెంవారి వీధిలో ఈ నెల 11న కాంక్రీట్ పనులకు కాంక్రీట్ లిఫ్టు తీసుకెళ్లి పని చేశాడు. తరువాత లిఫ్టును పని ప్రాంతంలో వదిలి వెళ్లాడు. తిరిగి 12వ తేదీ వచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు కాంక్రీట్ లిఫ్టును చోరీ చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

ఆన్‌లైన్ జాబ్ పేరుతో మోసం

కంకిపాడు: ఆన్‌లైన్ జాబ్ పేరుతో బ్యాంకు ఖాతాలో ఉన్న సొమ్ము మాయమైన ఘటనపై స్థానిక పోలీసు స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. ఎస్ఐ కె.సుధాకర్ తెలిపిన కథనం మేరకు మండలంలోని పునాదిపాడు శ్రీచైతన్య కళాశాలలో బాణావత్ స్వామినాయక్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. సెప్టెంబర్ 30న వాట్సాప్‌లో పార్ట్‌టైం జాబ్ మెసేజ్ పంపితే సొమ్ము వస్తుందని నమ్మి అందుకు కొంత సొమ్ము డిపాజిట్ చేశాడు. తాజాగా తనకు వచ్చిన లింక్ ఓపెన్ చేయగా రూ. 1.75 లక్షలు మాయమైనాయి. మోసపోయానని గ్రహించిన అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



సభలో మాట్లాడుతున్న వెంకట్రావు



ఉంగుటూరులో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



తెన్నేరులో తాము గీసిన బొమ్మలను చూపుతున్న చిన్నారులు



వణుకూరులో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

పెనమలూరు: మండల పరిధిలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వణుకూరుశాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రఘురామ్ మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యకతను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతందని తెలిపారు. గ్రంథాలయ అధికారిణి భారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పెనమలూరు గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. మండల పరిషత్ ఏవో లోయ శివశంకర్‌రావు, గ్రంథాలయ అధికారిణి పి.హరీషా, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ

గన్నవరం: స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత అధ్యాపకుడు గన్నే వెంకట్రావు గ్రంథాలయ ఉద్యమ చరిత్రను వివరించారు. ప్రజల్లో విజ్ఞానం, చైతన్యం పెంపొందించేందుకు అయ్యంకి వెంకటరమణయ్య నాయకత్వంలో గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైందన్నారు. వీరి పోరాట ఫలితంగా ప్రజలకు ఆధునిక గ్రంథాలయాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. గ్రంథాలయాల్లోని విలువైన పుస్తక సంపదను వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రా సీతారామారావు, సభ్యులు చిమట రామారావు, న్యాయవాది జాస్తి తాతారావు, ఇన్‌ఛార్జ్ గ్రంథాలయాధికారి డి.బాబురావు, సిబ్బంది పాల్గొన్నారు.

కంకిపాడులో....

కంకిపాడు: గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని కంకిపాడు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి వక్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి సీహెచ్ రామకృష్ణ పర్యవేక్షించారు. తెన్నేరు శాఖ గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమారి, సునీత, స్థానికులు దేవినేని మధుసూదన్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు శాంతి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారిణి ఎస్.సునీత పర్యవేక్షించారు.

ఉంగుటూరులో...

ఉంగుటూరు: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని జిల్లా శాఖా గ్రంథాలయాల్లో వివిధ రకాల పోటీలు గురువారం జరిగాయి. గ్రంథాలయోద్యమ నాయకులు అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, ఎస్సార్ రంగనాథన్ త్యాగాలను వక్తలు స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అలాగే మానికొండ, తేలప్రోలు, ఆత్కూరు గ్రామాల్లో గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయి.

హనుమాన్‌జంక్షన్ రూరల్‌లో

హనుమాన్‌జంక్షన్ రూరల్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని వీరవల్లి, కానుమోలు, బాపులపాడు శాఖా గ్రంథాలయాల్లో గురువారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు గ్రంథాలయ అధికారులు వివరించారు. కార్యక్రమాల్లో కానుమోలు ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ వాహిని, వీరవల్లి గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు కోడెబోయిన బాబి, గ్రంథాలయ అధికారులు జె.సుబ్రహ్మణ్యేశ్వరరావు, చిన్నరాజు, స్వర్ణలతాదేవి పాల్గొన్నారు.

గన్నవరం రూరల్‌లో...

గన్నవరం రూరల్: పురుషోత్తపట్నం శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి లైబ్రేరియన్ కె.కృపానందం ఆధ్వర్యంలో పాఠకులు, గ్రామస్తులు గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ముస్తాబాద శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు లెమన్ అండ్ స్పూన్, వ్యాసరచన నిర్వహించారు. వారోత్సవాల్లో రికార్డు అసిస్టెంట్ కె.జ్యోతికుమారి, పలు పాఠశాలల హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం

గన్నవరం రూరల్: రైతులకు కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు అందిస్తున్న సేవలు అభినందనీయమని గోపవరపుగూడెం పీఏసీఎస్ చైర్మన్ కొలుసు పాములు అన్నారు. స్థానిక సొసైటీలో రుణం పొంది మరణించిన కూచిపూడి భక్తసింగ్, కూచిపూడి అమృతరావు కుటుంబాలకు ఒక్కొక్కరికీ మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆయన గురువారం అందజేశారు. పీఏసీఎస్ అందిస్తున్న సేవలతో పాటు మరణించిన రైతు కుటుంబాలకు కేడీసీసీ బ్యాంకు అండగా నిలుస్తుందని చెప్పారు. సంఘ సభ్యులు చిట్టినేని కోటేశ్వరరావు, కాట్రు కవిత, సీఈఓ జొన్నలగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రైతు కుటుంబాలకు నగదు అందజేస్తున్న కొలుసు పాములు

బాల్య వివాహాలు అరికట్టాలి

కంకిపాడు: బాల్య వివాహాలను అరికట్టాలని స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని పునాదిపాడు జెడ్పీ పాఠశాలలో బాల్య వివాహాలు, గుడ్, బ్యాడ్ టచ్‌పై సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించాలని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, సీడీపీఓ బేబి సుకన్య, హెచ్ఎం వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఫర్నీచర్ వితరణ

కంకిపాడు: చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలని లయన్స్‌క్లబ్ ఆఫ్ కంకిపాడు అధ్యక్షుడు కె.నాగమల్లేశ్వరరావు అన్నారు. ప్రొద్దుటూరులోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు పీఏసీఎస్ ఆర్థిక సహకారంతో ఫర్నీచర్‌ను గురువారం వితరణగా అందించారు. కార్యక్రమంలో క్లబ్ చీఫ్ అడ్వైజర్ మద్దుల గోవిందరావు, సొసైటీ కార్యదర్శి ఆళ్ల వెంకటప్పారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు భీమవరపు రమేష్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.అన్నామణి పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.



ఎండ్ల బండిపై ర్యాలీగా వెళ్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎమ్మెల్యే పార్థసారథి, సీడీసీ చైర్మన్ రామచంద్రరావు

చెరకు అభివృద్ధి మండలి (సీడీసీ) పాలక మండలి ప్రమాణస్వీకార అభినందన సభ ఉయ్యూరు ప్రధాన సెంటర్‌లో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సీడీసీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న రాజులపాటి రామచంద్రరావు

వరకట్నం వేధింపు కేసు నమోదు

పెనమలూరు: వరకట్నం కోసం వేధిస్తున్న అత్తింటివారిపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం కానూరు చలసానినగర్‌కు చెందిన లింగమనేని హరిణి 2015 సంవత్సరంలో అదే ప్రాంతానికి చెందిన మూల్పూరు ధర్మతేజను పెద్దల సమక్షంలో కట్నకానుకలు ఇచ్చి వివాహం చేసుకుంది. వీరికి పాప పుట్టింది. అయితే భర్తతో పాటు అత్త శ్రీలక్ష్మీ, మామ బాలకృష్ణ, ఆడపడుచు కోనేరు నవ్య, ఆమె భర్త కోనేరు జయంత్‌లు అదనపు కట్నం కావాలని వేధించడంతో బాధితురాలు పాపతో 2022 జూన్‌లో పుట్టింటికి వచ్చేసింది. కాగా హరిణి బట్టలు, బంగారం అత్తింట్లో ఉండటంతో ఈ నెల 15న అత్తింటికి వెళ్లింది. అక్కడ ఆమె భర్త ధర్మతేజ, అత్త శ్రీలక్ష్మీ తగాదా పడి హరిణిపై దాడి చేశారు. ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.